



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం - 5 ఆగష్టు 2025 : పేజీలు 10


# యూరియా కోసం పడి గాపులు

- చాలీచాలని ఎరువులతో ఇబ్బందులు పడుతున్న రైతులు
- పట్టా పాస్ బుక్ పై రెండు బస్తాలతో సరిపెట్టిన తట్టపల్లి సీఈవో రాజమౌళి
- ఎరువులు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వానికి రైతుల వినతి

పెద్దేముల్,మేజర్ న్యూస్ ( అగష్టు 04):

8 లో



పెద్దేముల్ మండల తట్టెపల్లి పీఏసీఎస్ వద్ద ఎరువుల కోసం పెద్ద ఎత్తున తరలి వచ్చిన రైతులు

## విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి...

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- వికారాబాద్, మోమిన్ పెట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్
- మోమిన్ పేట్‌లో వెటర్నరీ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్
- పశు వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్
- ఆసుపత్రిలో బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలని ఆదేశం



మోమిన్ పేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్.

**వికారాబాద్/మోమిన్ పేట్,మేజర్ న్యూస్ (ఆగస్టు 04):** విద్యార్థుల కు నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు.

మిగతా 3లో

# చాలీచాలని గదులు..
## అర్థం కాని పాఠాలు..
## వరండాల్లో బోధన..

- శిథిలావస్థకు చేరిన సర్కార్ బడులు
- పట్టించుకోని అధికారులు
- కొత్త గదులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు ప్రజల మనవి




ప్రమాదంగా మారిన పాఠశాల గదులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 04):** పెద్దేముల్ మండలంలో సర్కారు బడులు శిథిలావస్థకు చేరి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని పాలకుల కు, అధికారులకు విన్నవించిన లాభం లేదన్న ఆరోపనలు వస్తున్నాయి. ఒకటి, రెండు గదులల్లో ఐదు తరగతులు కొనసాగడంతో అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయులు నానా ఇబ్బందులు పడుతు న్నారు. నాలుగు రోజు క్రితం పెద్దేముల్ మండల ఆత్మార్ ప్రాథమిక పాఠశాలల్లో తరగతి గదులు సరిపోక ఉపాధ్యాయులు వరండాల్లో విద్యార్థులకు కుర్చోబెట్టి విద్యా భోదనలు చేస్తున్నారు. ఆ సమయం లో వరండాల్లోనిపై కప్పు పేచ్చులు రాలడంతో విద్యార్థుల కు ప్రమాదం తప్పిన విషయం అందరికి తెలసిందే. ఈ విషయాన్ని తెలసు కున్న సబ్‌కలెక్టర్

మిగతా 3లో

## దరఖాస్తులపై చురుగ్గా స్పందించండి

- కలెక్టర్ మను చౌదరి
- ప్రజావాణిలో 91 అర్జీలు స్వీకరణ- సమస్యల పరిష్కారమే లక్ష్యం



ప్రజల నుంచి ధరకాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్...

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఆగస్టు, 4):** జిల్లా ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలన్న ఆశయంతో ప్రజావాణికి వస్తున్న నేపథ్యంలో, వారిచే సమర్పించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు వెంటనే పంపించి, జాప్యం లేకుండా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్

మిగతా 3లో

# ప్రజా సమస్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి

### ప్రతి కాలనీలో ప్రతి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది కోలన్ శంకర్ రెడ్డి

**బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 04):** హైదరాబాద్‌లో మంత్రి జి.కిషన్ రెడ్డికి కోలన్ శంకర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వారి బృందం ప్రజా సమస్యలపై వినతి పత్రం అందజేశారు. మీర్ పేట్, బడంగ్ పేట్ కార్పోరేషన్ల, జలపల్లిలలోని అనేక ప్రాంతాల్లో ప్రజా సమస్యలపై ప్రతి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం, కాలనీలో నివసించే ప్రజలు బాధలు పడుతూ ఎదురుకుంటున్నారు. ప్రముఖంగా లోతట్టు ప్రాంతాలు వరదముంపుకు గురి అవుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది, కరెంట్ త్రీ పేస్ లేక, విద్యుత్ స్తంభాలు కొరతతో ఇబ్బందులలో ఉన్నారు. ఇష్టానుసారంగా విద్యుత్ సరఫరా తప్పుడుబిల్లు ఇందిరమ్మ ఇళ్లు, గృహలక్ష్మి, నిరుద్యోగ భృతి, యువతుల కు ఉచిత స్కూటీలు, పేదల పెళ్లిళ్లకు తులం బంగారం లకు దిక్కే లేదని,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారని కేంద్ర మంత్రికి వినతీ పత్రంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి తెలియజేశారు.



# ప్రజల్లో వ్యాధులు గుర్తించి జాగ్రత్తలు పెంచేందుకే ఐక్యతా వన్ మెడి హెల్త్ క్యాంపులు

● కల్వకుర్తి నియోజకవర్గంలోని 100 గ్రామాలలో వన్ మెడి హెల్త్ క్యాంపులు ● ఊపిరితిత్తులు, గుండె, కిడ్నీ తదితర వ్యాధుల గుర్తింపుకు ఉచితంగా 50 రకాల వైద్య పరీక్షలు ● ఈనెల 6న ఆమనగల్లు మండలం మేడిగడ్డతాండలో క్యాంప్ ప్రారంభం● ఐక్యతా సేవలను ప్రజలు సద్వినీయోగం చేసుకోవాలి : ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి

మాడ్గుల/కడ్తాల్, మేజర్ న్యూస్ ( ఆగస్టు 04): గుండె, కిడ్నీలు, ఊపిరితిత్తులకు సంబంధించిన జబ్బులే కాకుండ వివిధ రకాల జబ్బులను గుర్తించి, వాటిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వన్ మెడి సంస్థ సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా వన్ మెడి ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని 100 గ్రామాలలో వన్ మెడి హెల్త్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఈ క్యాంపులో డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు మొదలు గుండె, కిడ్నీలు, ఊపిరితిత్తులకు సంబంధించినవే కాకుండ 50 రకాల జబ్బులకు అత్యాధునిక మిషనరితో ఉచితంగా పరీక్షలు నిర్వహించి అదేరోజు రిపోర్టులను అందజేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ మేరకు సోమవారం ఆమనగల్లు



సమావేశంలో మాట్లాడుతున్న సుంకిరెడ్డి

పట్టణంలోని ఐక్యతా ఫౌండేషన్ కార్యాలయంలో మాడ్గుల, కడ్తాల్, ఆమనగల్లు, తలకొండపల్లి మండలాల విలేకరులతో సుంకిరెడ్డి మాట్లాడుతూ వన్ మెడి హెల్త్ క్యాంపు వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా వన్ మెడి సంస్థ నిర్వాహకులు సంతోష్‌తో కలిసి ఆయన క్యాంపు వివరాలను వెల్లడిస్తూ ఈ నెల 6న ఆమనగల్లు మండలం మెడిగడ్డ తాండలో వన్ మెడి హెల్త్ క్యాంప్ ను ప్రారంభించడం జరుగుతుందని. శిబిరంలో రోజుకు 500 మందికి ఆయా జబ్బులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. శిబిరానికి హాజరయ్యేవారు విధిగా తమ ఆదార్ కార్డు జిరాక్స్ వెంట తెచ్చుకోవాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలంతా సద్వినీయోగం చేసుకోవాలని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకం రానివారు మరోమారు దరఖాస్తు చేసుకోండి : నార్సింగి మున్సిపల్ కమిషనర్

గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 04)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు మళ్లీ రెండవ విడత దరఖాస్తు చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో నివసించే అర్హత కలిగిన నిరుపేదులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణానికి దశలవారీగా డబ్బులను అందిస్తారన్నారు. ఆర్థిక సాయం అందించే విధానాలు ఇలా ఉంటాయని విడతగా. బేస్‌మెంట్ స్థాయి ? 1.00 లక్ష రూపాయలు.రెండవ విడత వాల్ - రూఫ్ స్థాయిలో మరో ? 1.00 లక్షమూడవ విడతగా పైకప్పు / స్లాబ్ స్థాయికి ?2.00 లక్షలు రూపాయలునాలుగవ విడతగా పూర్తి నిర్మాణ దశ (ప్లాస్టరింగ్, సెప్టిక్ ట్యాంక్, పెయింటింగ్ మొదలైనవి) 1.00 లక్ష రూపాయలు మొత్తం సహాయం: 5.00 లక్షలు రూపాయలు ప్రతి లబ్ధిదారునకు అందజేస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం దరఖాస్తు చేసుకునే వారికి ఉండవలసిన అర్హతల నియమాలు ఇలా ఉండాలి: 1. అర్జిదారుని పేరిట ఇప్పటికే సొంత ఆర్ సి సి ఇల్లు ఉండకూడదు 2. ఇల్లు నిర్మాణం కోసం సొంత కాలి స్థలం కలిగి ఉండాలి 3. బిపిఎల్ కుటుంబానికి చెందినవారై ఉండాలి. 4. కనీసం 2 గదులు, కిచెన్ మరియు టాయిలెట్ కలిగిన 400?600 ఎస్ ఎఫ్ టి




లో కొత్త ఇల్లు నిర్మించాలనే ఆసక్తి ఉండాలిఇలా ఆసక్తి ఉన్నవారు త్వరగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# బడంగ్ పేట్‌లో నూతనంగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఎన్నిక

**బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 04):** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కమిటీనీ నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం మహేశ్వరం భాగ్యనగర గణేష్ ఉత్సవ సమితి ఇన్చార్జి ముఖ్యఅతిథి సంజైగణిసి స్థానిక ప్రజా ప్రతినిధులు కలిసి బిఎంసిలో భాగ్యనగర గణేష్ ఉత్సవ సమితి నూతనంగా కమిటీ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ కన్వీనర్ కీసర గోవర్ధన్ రెడ్డి, కో కన్వీనర్ సోమేశ్వర్ హాజరయ్యారు. బడంగ్ పేట్ లో నూతన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులుగా నరికుడి యాదగిరి, ఉపాధ్యక్షులుగా రామిడి తుపాన్ రెడ్డి,దడిగా శంకర్ పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గూడెపు ఇంద్రసేన, నిమ్మల శ్రీకాంత్ గౌడ్,




టేకుల భాస్కర్ రెడ్డి, బోర్ర జగన్ రెడ్డి,

★ప్రధాన కార్యదర్శిలుగా...

పెద్దబావి సుదర్శన్ రెడ్డి, పాల్ బాయ్ లక్ష్మణ్, రామిడి శూర కర్ణ రెడ్డి,

★సహాయ కార్యదర్శిలుగా..

గొల్ల లక్ష్మీనారాయణ, గడ్డం వెంకటేష్, నవారు శ్రీనివాస్ రెడ్డి, జగదీశ్వర్ రాజు గుప్తా, మీర్జుల విజేందర్ బిట్టు, వర్షవత్ తిరుపతి నాయక్, చేగూరి పరమేష్, కాసోజ్ నయన చారి, కోశాధికారి చంద్రపాల్ రెడ్డి, తోపాటు భాగ్యనగర గణేష్ ఉత్సవ సమితినీ ఏకగ్రీవంగా నియమించుకున్నామని పలువురు నాయకులు తెలిపారు.

## ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు చేయవద్దని కలెక్టర్ కార్యాలయంలో వినతి అందజేసిన: కార్తీక్ రెడ్డి



**గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 04)** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధం గూడ పరిసర కాలనీల మధ్యలో ఎస్టిపి ప్లాంటును మరో ప్రాంతానికి మార్చాలని సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కేకే నగర్ ఫేస్ 2, బృందావన్ కాలనీ, విగ్నేశ్వర కాలనీ, దత్తాత్రేయ నగర్ కాలనీ, రంగారెడ్డి కాలనీవాసులతో కలిసి వినతి పత్రాన్ని అందజేసిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పటోళ్ల కార్తిక్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నివాసాల మధ్యలో ఎస్టిపి ప్లాంట్ ఏర్పాటు చేయడం వలన అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. వేలాది మంది ప్రజలు నివసించే ప్రాంతంలో ఎస్ టి పి ప్లాంట్ ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు? గండిపేట్ మండల తాసిల్దార్ కు అవగాహన లేక అధికారులకు 86 సర్వేనెంబర్ లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని చూపించారన్నారు. ఈ ప్రాంతంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అనేక ప్రభుత్వ స్థలాలు ఉన్నప్పటికీ జనావాసాల మధ్యలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని చూపించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలకు ఇబ్బందులు లేని చోట ఎస్టిపి ప్లాంటును ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజ్, మాజీ కార్పొరేటర్ మంద రవీందర్ రెడ్డి, శాంత కుమార్, జయ ప్రకాష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కురుమల అభివృద్ధి కొరకే కురుమ సంఘాల ఏర్పాటు...

శంకర్పల్లి మండల కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య...



**శంకరపల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 4)**

కురుమల అభివృద్ధి కోసమే కురుమ సంఘాల ఏర్పాటు అని శంకర్పల్లి మండల కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య అన్నారు. సోమవారం రోజున శంకర్పల్లి మండలంలోని జన్వాడ, మహారాజ్పేట గ్రామాలలో కురుమ సంఘం నూతన కమిటీలను ఎన్నుకున్నారు. జనవాడ కురుమ సంఘం అధ్యక్షులుగా బొంగు మల్లేష్, ఉపాధ్యక్షుడిగా సాయిరాం, ప్రధాన కార్యదర్శిగా శివకుమార్, కార్యదర్శిగా మహేందర్ ఎన్నికయ్యారు. మహారాజ్పేట్ కురుమ సంఘం అధ్యక్షులుగా కుమార్, ఉపాధ్యక్షుడిగా మహేష్, ప్రధాన కార్యదర్శిగా అఖిల్, కార్యదర్శిగా సాయి, కోశాధికారిగా కిట్టు ఎన్నికయ్యారు. వెంకటయ్య మాట్లాడుతూ మండలంలో దాదాపుగా అన్ని గ్రామాలలో నూతన కురుమ సంఘం కమిటీలను ఏర్పాటు చేశామని, మిగిలి ఉన్న గ్రామాలలో కూడా నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామని అన్నారు. కురుమ సంఘాల సభ్యులు కురుమల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కురుమల అభ్యున్నతి కోసం నిధులు కేటాయించాలని కోరారు. గ్రామాలలో కురుమలు కలిసికట్టుగా ఉండాలని సూచించారు. రాజకీయాలలో కూడా కురుమలు రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన్వాడ మాజీ సర్పంచ్ ఐలయ్య, సభ్యులు అంజయ్య, రవీందర్, శివ, రామచందర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# చాలీచాలని గదులు.. అర్ధం కాని పాఠాలు.. వరండాల్లో బోధన..



పెద్దేముల్ మండల ఇందూరు ప్రాథమిక పాఠశాలల్లో గదులు సరిపోగ వరండాల్లో భోదన చేస్తున్న ఉపాధ్యాయులు

**మొదటిపేజీ తరువాయి...** ఉమా శంకర్ పాఠశాలకు వెళ్లి సమస్యలు పరిశీలించారు. కాగ పెద్దేముల్ మండల ఇందూరు ప్రాథమిక పాఠశాల ఒకటి నుండి ఐదవ త రగతి వరకు కొనసాగుతుంది. మొత్తం సుమారు 82 మంది విద్యార్థులు ఉన్నారు. కాని సరిపోను గదులు లేక , ఒకటి, రెండు తరగతులను వరండాల్లో కుర్చోబెట్టి విద్యాభోదనలు చేయగా , మిగిత తరగతులను ఇతర ప్రాంతాలల్లో కుర్చోబెట్టి విధ్యాభోదనలు చేయడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాద్యాయురాలు అనుషా తెలియచేశారు. చిన్న పాటి చినుకులు పడిన ఎంతో ఇబ్బందులు వస్తున్నాయని, పలు సమయాలల్లో విష పురుగులు కూడ పాఠశాలల్లోకి వస్తున్నాయన్నారు.ప్రభుత్వం పాత పాఠశాల భవనంను డిస్ మెంటల్ చేసి ఆ స్థానంలో కొత్త భవనం మంజురు చేయాలని ఇందూరు గ్రామ ప్రజలు స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డిని కోరుతున్నారు. ఈ విషయాన్ని సుమారు పదేళ్ల నుండి అప్పటి మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి కూడ పలు మార్లు పిర్యాదు చేసిన లాభం లేదని, బుయ్యని మనోహర్‌రెడ్డి వెంటనే స్పందించి పాత



శిథిలావస్థకు చేరిన ఇందూరు పాథమిక పాఠశాల భవనం

భవనంలో కొత్త భవనాలు మంజురు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అదేవిదంగా మదనంపూర్ గ్రామంలో పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో అక్కడి ఉపాధ్యాయులు కమ్యూనిటి భవనంలో విద్యాభోదనలు చేస్తున్నారు. ఈ విషయాన్ని కూడ తండా వాసులు పలు మార్లు పాలకులకు విన్నవించారు. ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడ అన్ని వసతులు కల్పిస్తున్నామని చెప్పడం తప్ప ఎక్కడ సక్రమంగాఏది అమలు కావడం లేదని అంటున్నారు. ముఖ్యంగా పెద్దేముల్ మండలంలోని ఓంలానాయక్‌తండా, జైరాంతండా,మారేపల్లితండా, కందనెల్లితండా,గిర్మాపూర్, హన్మాపూర్, తట్టెపల్లి హరిజన్‌వాడతో పాటు పలు గ్రామాలల్లో పూర్తి స్థాయిలో గదులు లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లి తండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైన పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి కొత్త పాఠశాల భవనాలను మంజురు చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.సర్కారు బడుల్లో అనుకున్న స్థాయిలో ఉపాధ్యాయులు ఉన్నా, కనీసం భవనాలు లేక ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు.

### ఎమ్మెల్యే వెంటనే స్పందిచాలి ...



తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి వెంటనే స్పందించి, ఇందూరు ప్రాథమిక పాఠశాలకు కొత్త భవనాలు మంజురు చేయాలి. విద్యార్థులు సుమారు పదేళ్ల నుండి పాత భవనంలో విద్యాభోదనలు చేశారు. పూర్తిగ శిథిలావస్థకు చేరడంతో ఇతర భవనంలో వెళ్లారు. ప్రస్తుతం ఐదు తరగతులకు, రెండు గదులు ఉన్నాయి. అవి ఎటు సరిపోవడం లేదు. చిన్ని పాటి చినుకలు పడితే విద్యార్థులతో పాటు ఉపాద్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించాలి.

**నారాయణ మాజీ వార్డు సభ్యుడు ఇందూరు**

### గదులను మంజురు చేయాలి ...



విద్యార్థులకు తగ్గట్టుగ పాఠశాలకు గదులను కూడ మంజురు చేయాలి. తరగతులు ఎక్కువై గదులు సరిపోక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గతంలో కూడ పాలకులకు, అధికారులకు పలు మార్లు విన్న వించాం. ఇందూరు ప్రాథమిక పాఠశాల పరిస్థితి చాల గోరంగా ఉంది. ఏ సమయంలో ఏమి జరుగుతుందో తెలియడం లేదు. రెండు గదుల్లో ఐదు తరగతులు కొనసాగుతున్నాయి. గదులు సరిపోగ ఉపాద్యాయులు వరండాల్లో భోదనలు చేస్తున్నారు. ఇందూరు ప్రాథమిక పాఠశాలకు ఐదు గదులు మంజురు చేయాలి.

**వెంకట్ – ఇందూరు**

## దరఖాస్తులపై చురుగ్గా స్పందించండి

**మొదటిపేజీ తరువాయి...**

మిక్కిలినేని మను చౌదరి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, డి.విజయేందర్ రెడ్డి, డీఆర్‌ఓ హరిప్రియలతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పౌరుల నుంచి మొత్తం 91 దరఖాస్తులను స్వీకరించారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ...**

“ప్రజలు ఎంతో వ్యయం, కృషితో తమ సమస్యల పరిష్కారానికి నమ్మకంతో మన వద్దకు వస్తారు. వారి విశ్వాసాన్ని నిలబెట్టడం మన అధికారుల బాధ్యత. అందువల్ల, అర్జీలపై విచారణలో ఏ విధమైన ఆలస్యం ఉండకూడదు” అని అన్నారు.అలాగే తిరస్కరించే దరఖాస్తులకు సంబంధించి తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా, తప్పనిసరిగా అర్జీదారులకు తెలియజేయాలని ఆయన సూచించారు.స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్‌లో తక్షణమే నమోదు చేయాలని కూడా సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కాలనీలో అవగాహన సదస్సు



**కీసర,మేజర్ న్యూస్, (ఆగస్టు04):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా దమ్మాయిగూడ పురపాలక సంఘం కీసర గ్రామంలో ఈ సందర్భంగా చేపట్టిన ముఖ్యమైన **కార్యక్రమాలు:**

డెంగ్యూ మరియు మలేరియా సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన,
- ఇంటింటికీ పొడి మరియు తడి వ్యర్థాల వేరు చేయడం పై అవగాహన
- గృహ కంపోస్టింగ్ అవగాహన – గృహ స్థాయిలో సేంద్రీయ వ్యర్థాలను కంపోస్టింగ్ చేయడం ప్రోత్సహించడం.
- వన మహోత్సవంలో భాగంగా ఈరోజు దమ్మాయిగూడ మున్సిపల్ పరిదిలో గ్రామాలలో 19110 మొక్కలు పంచడం జరిగింది.
- సింగిల్-యూజ్ ప్లాస్టిక్ అవగాహన
- సింగిల్-యూజ్ ప్లాస్టిక్‌లను నివారించడంపై అవగాహన మైక్ తో ర్యాలి ప్రచారాలను నిర్వహించడం.
- భూగర్భ మరియు ఓపెన్ నాలలు శుభ్రం చేయడం మరియు నాలాల వద్ద బ్లీచింగ్ వేయడం జరిగింది.
- రొడ్డుకు ఇరు ప్రక్కలో ఉన్న పిచ్చి మొక్కలు మరియు పొదలు తొలగించడం జరిగింది.
- వాణిజ్య లైసెన్స్ పరిశీలన
- రోజువారీ కార్యాచరణలో భాగంగా వాణిజ్య లైసెన్సుల పరిశీలన జరిగింది.
- భువన్ సర్వే - ఆస్తుల సర్వే నిర్వహణ, భువన్ యాప్ ద్వారా నమోదు చేశారు.



ఇతర వివిధ అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఆర్ పుష్పలత, మున్సిపల్ కమిషనర్ N.వెంకట్ రెడ్డి, డీఈఈ S. బాల మురళి, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, ప్రజా ప్రతినిధులు,వార్డు ఆఫీసర్స్, కార్యాలయ సిబ్బంది, మరియు మున్సిపల్ కామాటి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి...



**వికారాబాద్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలిస్తున్న కలెక్టర్.**

మొదటిపేజీ తరువాయి... సోమవారం వికారాబాద్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను, మరియు మోమిన్ పెట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో విద్యార్థులు ఉండే తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు బోధనా విధానంపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ... ఏ ఏ సబ్జెక్టు జరిగాయి, పోర్షన్ ఎంతవరకు పూర్తి అయినదని విద్యార్థులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. లెక్చరర్స్ కు సంబంధించిన హాజరు రిజిస్టర్‌ని పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నిమౌళిక వసతులతో పాటు విద్యా బోధనా ఉండాలన్నారు. కళాశాల లలో పెండింగ్ పనులు వుంటే త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మోమిన్ పేట్ పశువైద్య శాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పశువైద్య సిబ్బంది ఒక్కరే ఉన్నందున ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్యాలయములో బయోమెట్రిక్ ఏర్పాటు చేయుటకు సంబంధిత అధికారికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. శంకర్ నాయక్, వికారాబాద్ ఎంపిడిఓ వినయ్ కుమార్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ రావు, మోమిన్ పేట్ ఎంపీడీఓ విజయలక్ష్మి, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఆశీర్వాదం తో పాటు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.



మోమిన్ పేట్ పశు వైద్య శాలలను పరిశీలిస్తున్న కలెక్టర్.

## అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదు...

### కమిషనర్ ఎం.ఎన్.ఆర్ జ్యోతి



అక్రమ నిర్మాణాలను సీజ్ చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్

**శామీర్ పేట,మేజర్ న్యూస్(ఆగస్టు04):** అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదు అని తూముకుంట మున్సిపాలిటీ కమిషనర్ ఎం.ఎన్.ఆర్ జ్యోతి అన్నారు. తూము కుంట మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాలకు గతంలో నోటీసులు జారీ చేసిన పనులు నిలుపు చేయకపోవడంతో సోమవారం తూము కుంట మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్ నేతృత్వంలో సంబంధిత వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి అక్రమ నిర్మాణాలను సీజ్ చేశారు.

సందర్భంగా కమిషనర్ జ్యోతి మాట్లాడుతూ... పురపాలక ప్రజలు తాము చేపట్టే నిర్మాణాలకు విస్తీర్ణం బట్టి బిల్డ్ నౌ లో కానీ, హెచ్ఎండిఎ లో గానీ దరఖాస్తు చేసుకోవాలని, అనుమతుల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు చేపట్టితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



కమిషనర్ ఎంఎన్ఆర్ జ్యోతి

# గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి

- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజా సంక్షేమ ఫలాలు అందచేస్తాం
- దశల వారిగా ఆరు గ్యారంటీల అములు
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- అనాజ్‌పూర్, గుంతపల్లి, మజీద్‌పూర్ గ్రామాల్లో రూ.80 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం



అనాజ్‌పూర్, గుంతపల్లి, మజీద్‌పూర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



అనాజ్‌పూర్ గ్రామంలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**అబ్దుల్లాపూర్‌మెట్,మేజర్‌న్యూస్(ఆగస్టు-04):** రాష్ట్రంలోని గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనాజ్‌పూర్, గుంతపల్లి, మజీద్‌పూర్ గ్రామాల్లో సుమారు రూ.80 లక్షలతో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్డు డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుకా మధుసూదన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అనాజ్‌పూర్ గ్రామంలో ఏడు తలకాయల మైసమ్మ విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని అనంతరం హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి ఎన్ని నిధులైన కెటాయిస్తామన్నారు. అర్హులైన వారందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందచేస్తామన్నారు. తమది ప్రజా ప్రభుత్వమని ప్రజా సంక్షేమం కోసమే తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రతి గ్రామంలో ఇండ్లులేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, 200 యూనిట్లలోపు గృహజ్యోతి అమలు చేస్తున్నామని, అర్హులైన లబ్ధిదారులకు రేషన్‌కార్డులు జారీ చేస్తున్నామని, రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం పంపిణి చేస్తుమన్నారు. అలాగే రైతు భరోసా, రైతు రుణమాఫి అందించామని, మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తూ, వడ్డీలేని రుణాలు అందిస్తున్నామ న్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాలు



అభివృద్ధికి నోచుకోలేదని, కేవలం కమిషన్లు మాత్రమే దండుకొని గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోని వచ్చాక ప్రతి రోజు ప్రజల కోసమే పని చేస్తుంన్నందున ఎప్పుడు ఎన్నికలు వచ్చిన ప్రజలు మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ సీహెచ్. భాస్కరాచారి, మండల పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ గౌడ్, గుంతపల్లి మాజీ సర్పంచ్ కరిమెల వెంకటేష్, మాజీ ఎంపీటీసీ మేడిపల్లి బాలమ్మ, నాయకులు గుండ్లపల్లి ధన్‌రాజ్ గౌడ్, ఏళ్ల బాల్‌రెడ్డి, ఏర్కలి అశోక్ గౌడ్, పాలెం శ్రీనివాస్ గౌడ్, ఏర్పుల శివయ్య, నార్లకొండ శ్రీశైలం, కంటేకార్ రమేష్, శ్రీధర్, ఎండీ అఫ్సర్, మహిళా పొదుపు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మొబైల్ వైద్య సేవలు : టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఆగస్టు04)** కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి వన్ మెమెడీ మొబైల్ ద్వారా హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఐక్యత పౌండేషన్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో గ్రామ, గ్రామాన ఐక్యత పౌండేషన్ ఆధ్వర్యంలో మొబైల్ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు టాస్క్ సిఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రాష్ట్ర నాయకుడు వెల్లడించారు. ఐక్యత ఫౌండేషన్ ముఖ్య లక్ష్యం నియోజకవర్గ వ్యాప్తంగా విద్య - వైద్యం - ఉపాధిరంగాలలో ప్రతి కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో ముందుకు వెళ్తున్నామని,మా సంకల్పం ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి, ప్రాథమిక వైద్యసేవలు ఉచితంగా అందుబాటులో ఉంచి, ఆరోగ్యవంతమైన నియో జకవర్గంగా చూడాలనే ప్రయత్నంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. మొబైల్ హెల్త్ క్యాంపులను వన్ మెడి హబ్ అనే ప్రముఖ సంస్థతో కలిసి నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. మొబైల్ హెల్త్ క్లినిక్ యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు. ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి ఉచిత ప్రాథమిక వైద్యసేవలను అందించడం,పరీక్షల ద్వారా వ్యాధులను ముందుగా గుర్తించి, వాటిని నిర్మూలించేందుకు, గ్రామీణ ప్రజలకు సూచనలు, సలహాల తో పాటు, ప్రతి గ్రామంలో ఆరోగ్యం పై అవగాహన కల్పించి, వారిని చైతన్య పరచడం, మొబైల్ హెల్త్ క్యాంప్ ద్వారా ముఖ్యంగా ఆధునా తన టెక్నాలజీ తో రూపొం దించిన వన్ మెడి హబ్ మొబైల్ క్లినిక్ ద్వారా ఒక గంటలో సుమారు 150కి పైగా పరీక్షలు నిర్వహించే సామర్థ్యంతో బస్సును డిజైన్ చేయడం జరిగిం దని తెలిపారు. ఆరోగ్యా నికి సంబంధించిన పరీక్షలు చాలా ఖర్చుతో కూడు కున్న ప్రక్రియ అని, ప్రజలు ఖర్చుకి భయపడి వెనక డుగు వేస్తూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారన్న ఉద్దేశంతో మారుమూల గ్రామ ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమం చేపట్టి ముందుకు వెళుతున్నామని, అదేవిధంగా మొదటి క్యాంప్ మం డలంలోని మేడి గడ్డ తండాలో ఈనెల 6న బుధవా రం రోజు ప్రారం భించబోతున్నామని పేర్కొన్నారు. అనంతరం హెల్త్ క్యాంపులకు సంబంధించిన వాల్ పోస్టర్లను నాయకు లతో కలిసి ఆయన ఆవిష్కరించారు, ఈ కార్యక్రమ ంలో వన్ మెడి హబ్ ఫౌండర్ సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు, మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, దళపతి గౌడ్,మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు అభినవ్ రెడ్డి, యువజన నాయకులు దుడ్డు కృష్ణ యాదవ్‌లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బాలాజీ చప్పన్ బాగ్ స్వీట్ హౌస్ ప్రారంభం



**బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 04):** జిల్లెలగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ చప్పన్ బాగ్ స్వీట్ హౌస్ ను మీర్ పేట్ బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబ సమేతంగా అందరి ఆధ్వర్యంలో జిల్లెలగూడలో బాలాజీ చప్పన్ స్వీట్ హౌస్ ప్రారంభ మహోత్సవాని స్థానిక భారత రాష్ట్ర సమితి ప్రజా ప్రతినిధులు సమక్షంలో అందరి చేతుల మీదగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మీర్ పేట్ మాజీ కార్పోరేటర్లు అర్కల భూపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వీట్ హౌస్ యజమాన్యం వారి సాంప్రదాయ ప్రకారం విచ్చేసిన అతిథులకు శాలువాలతో పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు స్వీట్ హౌస్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి



ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తున్న మధ్యాహ్న భోజనకార్మికులు

**కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 04):** మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సీఐటీయు మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి వినతిపత్రం అందించారు. గత ఎనిమిది నెలల కోడిగుడ్ల బిల్లులు చెల్లించాలని, మూడు నెలల జీతాలు చెల్లించకపోవడం ఏమిటని ప్రశ్నించారు.ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. మౌలిక వసతులు కల్పించి న్యాయమైన డిమాండ్‌లను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష,కార్యదర్శులు ప్రభావతి, శ్రీనివాస్, అశ్వీని, అలివేలు,మంగమ్మ,లావణ్య, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి రంగాలను ఎంచుకోవాలి - చేవెళ్ల సీఐ భూపాల్‌శ్రీధర్



**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 4) :** యువత స్వయం ఉపాధి రంగాలను ఎంచుకోవాలని చేవెళ్ల సీఐ భూపాల్‌శ్రీధర్, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి అన్నారు. చేవెళ్లలో మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, శివకుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన జయ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను సోమవారం వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.... యువత సమయాన్ని వృథా చేయకుండా స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకు ండా వ్యాపారాల్లో రాణించాలన్నారు. మేరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షు లు దేవర సమతావెంకట్‌రెడ్డి, మల్లారెడ్డిగూడ మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి, నాయకులు ఆంజనేయులుగౌడ్, శర్వలింగం, ఉపేందర్, బాసిద్ తదితరులు ఉన్నారు.

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి...

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

● ప్రజావాణికి 147 ఫిర్యాదులు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 04):** ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతని స్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 147 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ భూ సమస్య లు,ఇందిరమ్మ ఇల్లు ,ఎలక్ట్రిసిటీ, గ్రామా పంచాయతి, పెన్షన్‌లకు సంబందించి ఫిర్యాదు లు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.సిఎంఓ ప్రజావాణికి జిల్లా పై వచ్చిన ప్రజా ఫిర్యాదు లను చెక్ చేసి దరఖాస్తు ఎ ప్రాసెస్‌లో ఉందొ చెక్ చేసి ఆన్లైన్ అప్డేట్ చేయాలనీ ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# అరుల్లైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు

– టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్



పెద్దేముల్‌లో రేషన్ కార్డులు అందచేస్తున్న ధారాసింగ్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 04):** కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు పంపిణి చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ అన్నారు. సోమవారం పెద్దేముల్ గ్రామ పంచాయతి కార్యాలయంలో 151 మంది లబ్ధిదారులకు నూతన నూతనంగా మంజురైన రేషన్ కార్డులను అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ధారాసింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి పథకం నిరుపేదల సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తుందన్నారు. రేషన్‌కార్డులు అందని వారు మళ్లీ పిర్యాదు చేసుకుంటే తప్పకుండా అందచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి కార్యదర్శి లాలప్ప ,తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, జిల్లా మహిళ మాజీ అధ్యక్షురాలు శోభరాణీ, కోటపల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బుజ్జమ్మ ,టీపీసీసీ మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ రియాజ్, మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్, మాజీ సర్పంచ్ ఎర్ర బాలప్ప, ఇందిరమ్మ కమిటి సభ్యులు విద్యాసాగర్, షబ్బీర్, గ్రామ మిటి అధ్యక్షుడు నర్సిములు, మాజీ వార్డు సభ్యులు ఫయాజ్, మల్లెశం, కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి డైరక్టర్ ఏగ్భాల్, నాయకులు ఆనందచారీ, మినాజ్, కోళ్ల గోపాల్, శంకర్‌నాయక్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.

**నాగులపల్లిలో...**

పెద్దేముల్ మండలంలోని నాగులపల్లి గ్రామ పంచాయతి కార్యాలయం వద్ద కాంగ్రెస్‌పార్టీ నాయకులు లబ్ధిదారులకు రేషన్‌కార్డులను అందచేశారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, నాగిరెడ్డి, శ్రీనివాస్, ఆశోక్‌తో పాటు పంచాయతి కార్యదర్శి తదితరులు పాల్గోన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇంటింటికి అవగాహన



కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న బిజెపి నాయకులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 04)** ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తామని టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ ఘనపురం వెంకటయ్య గౌడ్, దిశా కమిటీ మెంబర్ జానకిరామ్ చౌహన్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని ఘనపూర్, అంతారం గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలు, నెరవేర్చని హామీలపై ప్రజలకు వివరించటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ ప్రజల సంక్షేమమే బిజెపి ప్రభుత్వ ధ్వేయం అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సందని బిచ్చయ్య, బీజేపీ ప్రధాన కార్యదర్శులు పోమాల నరేష్, పెరుమల వెంకటేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్, గిరిజన మోర్చా అధ్యక్షులు కె.మహేష్, బీజేపీ ఉపాధ్యాక్షులు కొండా అంజి, మండల కార్యదర్శి రామచంద్రయ్య, బీజేపీ నాయకులు హన్మంతు, గోపాల్, బూత్ అధ్యక్షులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్‌ను అందజేసిన మాజీ సర్పంచ్ చెన్న కిష్టయ్య



ప్రొసిడింగ్‌ను అందజేస్తున్న దృశ్యం

**దోమ, మేజర్ న్యూస్ (ఆగసుట 04):** దోమ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి కృషి వల్ల ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు వేసి ఇండ్ల ప్రొసీడింగ్ వెంకటపురం శాంతమ్మకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని భూమి పూజచేసిన మాజీ సర్పంచ్ చేన్న కిష్టయ్య. ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఇందిరమ్మ కమిటీ చేన్నకిష్టయ్య,జోగు నర్సిములు, కే.మల్లయ్య, చెంద్రయ్య డి.నర్సిములు, డి.రామయ్య ,మిసాల శ్రీనివాస్, ఎస్. కే. ఖాజాపాషా, ఇ.అంజిలయ్య, కసిరెంటి కిష్టయ్య, గ్రామ నాయకులు తదితరులు పాలుగోన్నారు.

## డిజిటల్ లావాదేవీలపై జరిగే మోసలాపై ప్రజలు జాగ్రత్త వహించాలి

● దోమ ఎస్ బి.ఐ మేనేజర్ మాధవ రావు



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న బ్యాంక్ మేనేజర్ మాధవరావు

**దోమ మేజర్‌న్యూస్ (ఆగస్టు 04):** డిజిటల్ సైబర్ మోసలా పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దోమ మండల.ఎస్. బి.ఐ.శాఖ మేనేజర్ మాధవరావు అన్నారు. దోమ మండలానికి చెందిన దిర్సనీపల్లి గ్రామంలో నిర్వహించిన జన సురక్ష పరిపూర్ణ ప్రచార శిభిరంలో పాల్గొని ప్రజలకు డిజిటల్ లావాదేవీలా పైన జరుగుతున్నా మోసలపై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా అయన మాటాడుతు ఎస్. బి. ఐ ఖాతాలు కలిగిన 18 నుండి 70 సంవత్సరాల లోపు కలిగిన ప్రతి ఒక్కరు ప్రమాద బీమా ఇన్సరెన్స్ లు చేయించుకోవాలని అన్నారు. పీఎం ఎస్ బి వై, పీఎం జేజేబివై, ఇన్సూరెన్స్ చేసుకోవడం వల్ల భవిష్యత్‌లో జరిగే ప్రమాదల పైన ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దిర్సనీపల్లి వినియోగదారుల సేవ కేంద్రం సీఎస్పీ షాహిన్ బేగం, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## కుల్కచర్ల మండల ఏపీఎంగా శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 04)** కుల్కచర్ల మండల నూతన ఏపీఎంగా శ్రీనివాస్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు కుల్కచర్ల ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్న శోభ దోమ మండలానికి బదిలీపై వెళ్లగా, పరిగిలో ఏపీఎంగా ఉన్న శ్రీనివాస్ రెడ్డి బదిలీపై కుల్కచర్ల లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ గ్రామాలలో మహిళ సంఘాల అభ్యున్నతి కోసం కృషి చేస్తామని చెప్పారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ఆయన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సంఖ్య అధ్యక్షురాలు సంతోష, కార్యదర్శి సుధ, కోశాధికారి శ్రీలత, సీసీ లు శ్రీనివాస్, కొండయ్య, వెంకట య్య, సి.వెంకటయ్య, వెంకట్ నర్సింలు, బాలకృష్ణ, రాములు, గణేష్, మంజుల, లక్ష్మీ, అకౌంటెంట్ చెన్నయ్య తదితరులు ఉన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం

● రెండు లక్షలు పెంచిన దళితబంధు ఎక్కడ

● ప్రభుత్వాన్ని నిలదీసిన బీఆర్ఎస్ అధ్యక్షులు జయేందర్ ముదిరాజ్ ● దళిత బంధు లబ్దిదారులతో ర్యాలీ, ఎంపీడీవోకు వినతిపత్రం



ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న లబ్దిదారులు

**కందుకూరు, మేజర్‌న్యూస్(ఆగస్టు 03):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులు ఆర్థికంగా బలోపేతం కావడానికి 10 లక్షల రూపాయలు దళిత బంధు పథకం ప్రవేశపెట్టారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు పూర్తికావస్తున్న గత ప్రభుత్వం ఇచ్చిన దాని కంటే 2 లక్షలు పెంచి ఇస్తామని మాట నిలబెట్టుకోవడంలో విఫలమయ్యిందని జయేందర్ విమర్శించారు. సోమవారం కందుకూరు మండలంలోని దళిత బంధు పథకం కింద ఇచ్చిన 320 యూనీట్లు పూర్తి చేయాని



అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేస్తున్న నాయకులు

ఎంపీడీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రం అందించారు. గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన దళితబంధు పథకాన్ని పూర్తి చేయాలని లేనిచో ప్రభుత్వం నిర్లక్షం వహిస్తే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షులు గుయ్యని సామయ్య, మాజీ ఎంపీటీసీలు తాండ్ర ఇందిర దేవేందర్, కాకి రాములు, కార్యదర్శి మహేందర్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు తాళ్ల కార్తిక్, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పారిజాతం, సామ ప్రకాష్‌రెడ్డి,మాజీ సర్పంచ్‌లు బాబు, యాదయ్య, జంగయ్య, మండల ఉపాధ్యక్షులు ఆనేగౌని దామోదర్ గౌడ్, సరికొండ వెంకటేష్ గౌడ్,జైపాల్, మహేష్, రాములు,రాజు,శ్రీకాంత్, ఉదయ్, తరుణ్, లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్వేర్ ద్వారా పెన్షన్ పంపిణీ ప్రక్రియను పరిశీలించిన బిజెఎంసి కమిషనర్



ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్వేర్ ద్వారా పెన్షన్ పంపిణీ ప్రక్రియను పరిశీలించిన :బి జె ఎం సి కమిషనర్

**గండిపేట్ మేజర్ న్యూస్ (ఆగస్టు 04)** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్, బండ్లగూడ కిస్మత్ పూర్ ప్రాంతాలలో ఉన్న పోస్ట్ ఆఫీస్ లో ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్వేర్ ద్వారా ఆసరా పెన్షన్ ల పంపిణీ ప్రక్రియను కమిషనర్ శరత్ చంద్ర సోమవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ గారు మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బంది లేకుండా పెన్షన్ పంపిణీ జరుగుతుందని వెల్లడించారు. వీలైనంత త్వరగా ఫేస్ రికగ్నిషన్ ప్రక్రియను పూర్తి చేసి లబ్ధిదారులకు పెన్షన్ అందిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో ఏఎంసి ఆ. చంద్రశేఖర్, డి ఇ.యాదయ్య, ఆర్వో. శివ కుమార్, వార్డ్ ఆఫీసుర్లు మరియు బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య యువజన సంఘం నూతన కమిటీ

● యువజన సంఘం అధ్యక్షులుగా

ఎగ్గిడి బీరప్ప కురుమ



**కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 04):** మండలంలోని కందుకూరు గ్రామ చైతన్య యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశంలో 2025-26 సంవత్సరానికి గాను నూతన పాలకవర్గం ప్రకటించారు. అధ్యక్షులుగా ఎగ్గిడి బీరప్ప కురుమ,ఉపాధ్యక్షులుగా ఎగ్గిడి పాండు కురుమ, కందడి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి పాముల రాజశేఖర్, కోశాధికారి పట్నం వీరేష్, సంయుక్త కార్యదర్శి ఎగ్గిడి శ్రీధర్, సంస్కృత, క్రీడాకార్యదర్శి బండ సుధీర్, సలహాదారులు ఎగ్గిడి పెద్ద గణేష్, మోట రమేష్, కందడి రమేష్, ఎగ్గిడి రాజు, పాముల శ్రీశైలం, పాముల బుగ్గరాములు, ఎగ్గిడి నవీన్ కుమార్, కందడి కుమార్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికచింతన అలవర్చుకోవాలి

– ముడిమ్యాల సొసైటి చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి



చర్చి నిర్మాణానికి విరాళం అందజేస్తున్న దాత

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 4) :** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికచింతన అలవర్చుకోవాలని ముడిమ్యాల సొసైటి చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా చేవెళ్ల మండల పరిధిలోని దేవరంపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 2లక్షల వెయ్యి, తంగడపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి



అంబేద్కర్ విగ్రహానికి విరాళం అందజేస్తున్న దాత

రూ. 51వేలు, న్యాలట గ్రామంలో చర్చి నిర్మాణానికి రూ. 1లక్ష60వేలు విరాళాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రతి ఒక్కరు దైవమార్గంలో నడుచుకోవాలని, ఆలయాలు, చర్చిలు నిర్మించడం వల్ల గ్రామాల్లో ఆధ్యాత్మికత సంతరించుకుంటుందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. సేవ గుణంతో పాటు దైవ గుణం కూడా అలవర్చుకోవాలన్నారు. అనంతరం దాత గోనె ప్రతాప్‌రెడ్డిని శాలువతో సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో న్యాలట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి వెంకటేశ్, అంబేద్కర్ సంఘం నాయకులు ప్రేమ్‌కుమార్, జగన్నాథ్, జంగయ్య, విజయ్, గొంగుపల్లి రాఘవేందర్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్‌ను వెంటనే ప్రారంభించాలి

ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్




విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 4) :** ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్‌ను వెంటనే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్సీ బాలికల పాఠశాల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడిచిన నేటికి ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహాన్ని ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు. ఎస్సీ బాలికల పాఠశాల వసతి గృహంలో కళాశాల విద్యార్థులకు వసతి కల్పించారన్నారు.

కళాశాల హాస్టల్‌ను ప్రారంభించని హాస్టల్ వార్డెన్, ఏఎస్‌డబ్ల్యూవో వెంకట్‌లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ స్థాయిలో ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహం లేకపోవడం సిగ్గుచేటాన్నారు. సోషల్ హెల్ఫేర్ జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి ఎస్సీ కళాశాల వసతి గృహా భవనం నిర్మించాలని, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పవన్‌కుమార్, రాము, రిషీ తదితరులు ఉన్నారు.

# పసుమాముల ప్రభుత్వ భూమిలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి

ప్రజావాణిలో ల్యాండ్ ప్రొటెక్షన్ అధికారికి ఫిర్యాదు



**అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు-04) :** అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పసుమాముల రెవెన్యూ పరిధి కళానగర్ సర్వే నెంబర్ 386లోని ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమంగా చేపడుతన్న నిర్మాణాలను అడ్డుకోవాలని కోరుతూ నాయకులు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ల్యాండ్ ప్రొటెక్షన్ అధికారి శ్రీనివాస్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. కళానగర్ సమీపంలో జిల్లా పరిషత్ రోడ్డుకు ఆనుకొని ఉన్న రూ. 5 కోట్లు విలువ చేసే సుమారు 1000 గజాల ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది వ్యక్తులు కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని ప్రజావాణిలో ల్యాండ్ ప్రొటెక్షన్ అధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు పేర్కొన్నారు. గతంలో ఈ ప్రభుత్వ భూమిలో పురాతన హిందు దేవాలయం ఉండేదని స్థానిక ప్రజా ప్రతినిధి భూ కబ్జాదారులతో చేతులు కలిసి గుడిని మాయం చేశారని అధికారికి తెలిపామన్నారు. రాత్రికి రాత్రే ఆలయాన్ని నామరూపాల్లేకుండా చేసి ఆ ప్రాంతంలో అక్రమంగా కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారని వారు తెలిపారు. గతంలో ప్రభుత్వ భూమి కబ్జా పై అధికారులకు ఫిర్యాదు చేయగా నామమాత్రంగా కూల్చివేసి చేతులు దులుపుకున్నారని తెలిపారు. ప్రభుత్వ అధికారుల అండదండలతోనే ప్రభుత్వ భూమి యధేశ్చగా కబ్జాకు గురి అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిని కాపాడటంలో నిర్లక్ష్యం వహించిన రెవెన్యూ అధికారులు, అలాగే మునిఫల్ కమీషనర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వ్యక్తుల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి సదరు భూమిని రక్షించాలని వారు ల్యాండ్ ప్రొటెక్షన్ అధికారికి విన్నవించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రహ్లాద్, రాంబాబు, స్వామి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదిన్నారా పాటు నిధులు ఇవ్వకుంటే
# గ్రామ పరిపాలన ఎలా సాధ్యమవుతుంది

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి



**చౌడాపూర్,మేజర్ న్యూస్(ఆగష్టు 04):** కెసిఆర్ పాలనలో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలానే ఉద్దేశ్యంతో ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ ను ఇవ్వడం జరిగింది.ఇప్పుడు ఉన్న రేవంత్ రెడ్డి పాలనలో కనీసం ట్రాక్టర్లకి డీజిల్ పోయడానికి కూడా నిధులు లేని పరిస్థితి నెలకొందని చౌడాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రజా పరిపాలన ఏర్పడి 18 నెలలు గడుస్తున్న ఇప్పటికీ స్థానిక ఎన్నికలు నిర్వహించకపోవడం సిగ్గు చేటు అని అన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో కనీసం గ్రామపం చాయతీల లో పంచాయతీ కార్యదర్శులకు నిధులు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని గ్రామాలలో త్రాగునీ రు మోటర్లు రిపేరుకు వచ్చి నెలలు గడుస్తున్న వాటిని బాగు చేయించడానికి గ్రామపం చాయతీలలో నిధులు లేకపోవడంతో గ్రామాలలోని ప్రజలు త్రాగునీటి కోసం ఎన్నో అవస్థలు పడుతున్నారని అన్నారు. గ్రామాలలోని చెత్త సేకరణ చేయడానికి గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో డీజిల్ లేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రైతులు పంటలు పండించుకోవడానికి ఆర్థిక సాయంగా కేసీఆర్ పాలనలో పంట సమయానికి పెట్టుబడి సహాయం గా రైతుబంధు వేసేవారు. ఇప్పుడున్న ప్రభుత్వంలో ఏడాదికి ఒకసారి కూడా రైతుబంధు సరిగా వెయ్యలేకపోయారు.పెద్ద గ్రామ పంచాయతీలకు రూ.1 లక్ష చిన్న గ్రామపంచా యతీలకు రూ. 50 వేల వరకు పెట్టుబడి సాయంగా ప్రతి నెల ఇవ్వాలని సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో యువజన విభాగం అధ్యక్షులు మేగ్య నాయక్, బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు పాల నర్సింలు,చాకలి యాదయ్య,గ్రామ కమిటీ అధ్యక్షులు ఎరుకలి కృష్ణయ్య,పిఎసిఎస్ డైరెక్టర్ భీమయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రాఘవేందర్, వెంకటేశ్వర్ రెడ్డి,శ్రీశైలం గౌడ్, తిరుపతయ్య,సురేష్, శ్రీని వాసులు, గోవర్ధన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**దోమ, మేజర్న్యూస్ (ఆగస్టు 04):** దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రామంలో అంగన్వాడీ కేద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనగా నిర్వహించారు. సోమవారం దాదాపూర్ అంగన్వాడి1.2. కేంద్రాలలో అనురాధ, విజయ టీచర్లు కలిసి తల్లిపాల వారోత్సవాల భాగంగా అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పుట్టిన గంటలోపే బిడ్డకు తల్లిపాలు పెట్టాడం వలన తల్లికి అనేక ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా తల్లికి ప్రసవ అనంతరం రక్తస్రా వం తగ్గుతుందని తెలిపారు. గర్భాశయం సాధారణ స్థితికి చేరుకుంటుందని, తల్లికి బిడ్డకు మధ్య బంధం బలపడుతుందని సూచించారు. తల్లిపాలు పట్టడం వలన గర్భసంచి సంకోచించి రక్తస్రావం తగ్గుతుందని తెలిపారు.

గర్భాశయం సాధారణ స్థితికి చేరుకుంటుందని, తల్లి బిడ్డకు బంధం పెరుగుతుందని, తక్కువ ఇన్ఫెక్షన్లు వస్తాయని, మానసిక ఆరోగ్యానికి మేలు కలుగుతుందని, బిడ్డ ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి అని అంగన్వాడీ టీచర్ అనురాధ, విజయంలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, భారతమ్మ, యాదమ్మ,గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## సీనియర్ అసిస్టెంట్ జంగయ్య సేవలు అభినందనీయం

● వికారాబాద్ మున్సిపల్ కమీషనర్ జాకిర్ అహ్మద్



జంగయ్యను సన్మానిస్తున్న అధికారులు.

**వికారాబాద్, మేజర్న్యూస్ (ఆగస్టు 04):** వికారాబాద్ మున్సిపల్లో గత కొన్ని ఏళ్ల నుండి విధులు నిర్వహించి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సీనియర్ అసిస్టెంట్ జంగయ్య సేవలు మరువలేనివని వికారాబాద్ మున్సిపల్ కమీషనర్ జాకిర్ అహ్మద్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ సమావేశ మందిరంలో పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ అధికారులు హాజరై జంగయ్య చేసిన విధులపై ప్రసంగించారు. ఇన్నాళ్లు ఎంతో ఉత్సాహంగా విధులు నిర్వహించేవాడని తెలిపారు. ఆయన సేవలు చిరస్మరనీయమని మున్ముందు తమ కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పదవి విరమణ పొందిన సీనియర్ అసిస్టెంట్ జంగయ్యను మున్సిపల్ కమీషనర్తో పాటు అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ విఠల్, డిఈ రాకేష్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ –ఏసుదాసు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు ఆపత్కాలంలో అండగా ఉంటాం

### డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి




ఆర్థిక సహాయం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 04)** నిరుపేద కుటుంబాలకు ఆపత్కాలంలో అండగా ఉంటామని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని కుస్మసముద్రం గ్రామానికి చెందిన ఎల్లయ్య అకాల మరణం చెందారని స్థానిక కాంగ్రెస్ నాయకులతో తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియల కోసం తక్షణ సాయంగా 5వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కార్యదర్శి గోపాల్ నాయక్, వడ్డే రాములు, పులి యాదయ్య, డ్యాగ వెంకటయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి పుర్ర బాబు, గజ్జి భాస్కర్, నర్సిములు, వడ్డే శ్రీను, డ్యాగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన బిడ్డలకు తల్లిపాలు శ్రేయస్కరం

### ఐసిడిఎస్ సూపర్వైజర్ యాదమ్మ



అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ యాదమ్మ

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 04)** తల్లి ముర్రుపాలు పుట్టిన వెంటనే బిడ్డలకు పట్టించాలని, బిడ్డల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ యాదమ్మ అన్నారు. సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల్లో కుల్కచర్ల మండ ల పరిధిలోని కామన్ పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాంలో బాలింతలు, గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ... ముర్రుపాలలో ఎన్నో రకాల పోషకాలు ఉంటాయని, వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఎఎన్ఎం జంగమ్మ, అంగన్వాడీ టీచర్ పండరి బాయి, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల సహకారం...

● ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ..

● పాల్గొన్న మాజీ సర్పంచ్ పాపి రెడ్డి




**పూడూర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 4):** పేదల సొంతింటి కల నెరవేర్చడానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని మాజీ సర్పంచ్ పాపిరెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో లబ్ధిదారుడు యాదయ్య ఇంటికి పంచాయతీ కార్యదర్శి షాదిన తో కలిసి భూమి పూజ చేసి ముగ్గు పోశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరికీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ సర్కార్ పేదల సొంతింటి కలను సహకారం చేసి వారి కళ్ళల్లో ఆనందం నింపడానికి కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇల్లు రానివారు అధైర్యపడుద్దన్నారు. విడతల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోచయ్య శ్రీహరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాంబండపై టెంకాయల వేలం



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 04)** కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల గ్రామ పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీపాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగే (శ్రావణ మాసం ఆఖరి సోమవారం) చిన్న జాతరను పురస్కరించుకుని ఆగస్టు 16 నుంచి 25వ తేదీ వరకు టెంకాయలు విక్రయించడానికి నేడు ఉదయం 11.30 నిమిషాలకు బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ బాల నర్సయ్య, ఆలయ కమిటీ చైర్మెన్ కోట్ల మహిపాల్ రెడ్డి, సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరింత సమాచారానికి 8106815760, 9704777194 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణికి 147 ఫిర్యాదులు
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,అధికారులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఆగస్టు 04)**ః ప్రజా ఫిర్యాదు లను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 147 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తూ భూ సమస్యలు, ఇందిరమ్మ ఇల్లు, ఎలక్ట్రిసిటీ, గ్రామ పంచాయతి, పెన్షన్‌లకు సంబందించి ఫిర్యాదులు సమర్పించారు.

ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.

సిఎంఓ ప్రజావాణికి జిల్లా పై వచ్చిన ప్రజా ఫిర్యాదులను చెక్ చేసి దరఖాస్తు ఎ ప్రాసెస్ లో ఉందో చెక్ చేసి ఆన్లైన్ అప్డేట్ చేయాలనీ ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు.

# సిద్దన్నమడుగుతండాలో కులీన ఇల్లు



పెద్దేముల్ మండల సిద్దన్నమడుగుతండాలో కూలిన ఇల్లు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 04)**ః పెద్దేముల్ మండల సిద్దన్న మడుగుతండాల్లో అదివారం అనీల్‌కు చెందిన ఇల్లు కులింది. వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ఇల్లు కూలినట్లు వారు తెలియచేశారు. ఏలాంటి ప్రమాదం చోటుచేసుకోలేదని గ్రామ ప్రజలు తెలియచేశారు. ప్రభుత్వం తమకు పరిహారం చెల్లించాలని లాలమ్మ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# బీసీ ధర్నాను విజయవంతం చేయండి

## మార్కెట్ కమిటీ చైర్మన్ గీత



**ఆమనగల్లు, మేజర్ న్యూస్, (ఆగస్టు 04)** : బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై ఢిల్లీలో నేడు నిర్వహించే మహా ధర్నాకు కల్వకుర్తి నియోజకవర్గం లోని బీసీలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా అన్నారు. సోమవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కడ్తాల్, ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, వెల్దండ మండలాలకు చెందిన బీసీలు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు ఢిల్లీలో నిర్వహించే మహా ధర్నాకు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లి, ధర్నాను విజయవంతం చేయాలని యాట గీత నర్సింహా కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచారం కేసులో నిందుతుడుకి 20 ఏండ్ల జైలు శిక్ష

**ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఆగస్టు0 4)** : ఆమనగల్లు పట్టణానికి చెందిన ఒక మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన వ్యక్తి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి, మాయమాటలతో శారీరకంగా అనుభవించి , మోసం చేసిన పోక్సో కేసులో జైలు శిక్ష విధించినట్లు సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్సై వెంకటేష్ తెలిపారు. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 2021 సంవత్సరంలో ఆమనగల్లు పోలీసు స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 166/2021 సంవత్సరంలో కేస్ నమోదు చేశారు. షాద్ నగర్ పోక్సో కోర్ట్ లో విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ,ముద్దాయి ఎనుముల వెంకటేష్ కు 20 సంవత్సరాల జైలు శిక్ష విధించారు. ఈ కేసులో అప్పటి షాద్ నగర్ ఏసిపి కుషాల్కర్, సీఐ జే.ఉపేందర్, ప్రస్తుతం ఎస్‌హెచ్ఓ వెంకటేష్, కోర్ట్ కానిస్టేబుల్ యాదయ్య, సమన్లు అందజేసే కానిస్టేబుల్ జగన్ ముఖ్య పాత్ర పోషించి, సాక్షులను కోర్టులో హాజరు పరచడం జరిగిందనీ వారు వివరించారు.

# యూరియ కోసం పడిగాపులు...



పెద్దేముల్ మండల తట్టెపల్లి పీఏసీఎస్ వద్ద ఎరువుల కోసం పెద్ద ఎత్తున తరలి వచ్చిన రైతులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( అగష్టు 04):**

ఖరీఫ్ పంటలు సాగుచేసి సుమారు రెండు నెలలు దాటిన ప్పటి వరకు పూర్తి స్థాయిలో రైతులకు ఎరువులు అందడం లేదు. ఆర కోర ఎరువులతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం పెద్దేముల్ మండల తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియ ఎరువులు రావడంతో రైతులు ఉదయం ఆరు గంటల నుండే బారులు తీరారు. బ్యాంకు సిబ్బంది పట్టా పాస్‌బుక్‌పై రెంబు బస్తాల యూరియ అందచేస్తామని చెప్పడంతో, రెండు బస్తాలు కాదు, నాలుగు బస్తాలు ఇవ్వాలంటు డిమాండ్ చేయడంతో అధికారులు సుమారు రెండు గంటల పాటు ఎరువులు ఇవ్వటం నిలపి వేశారు. చివరకు చేసేది ఏమి లేక తట్టెపల్లి ప్రాథమిక సహకార సంఘం సీఈఓ రాజమౌళి పెద్దేముల్ పోలీస్ స్టేషన్ నుండి పోలీసుల సహాయంతో రైతులకు ఎరువులు అందచేశాడు.

ఎకరా చెరుకు పంటకు సుమారు ఐదునుండి ఆరు బస్తాల యూరియ అవసరం ఉంటే అధికారులు పట్టా పాస్‌బుక్‌కు రెండు, మూడు సంచుల యూరియ అందచేస్తే ఏ పంటకు ఎంత వేయాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. రైతులకు ప్రభుత్వం ఎరువుల కొరత లేదని చెప్పడం తప్ప, అవసరం ఉన్నంత ఎరువులు ఎందుకు సరఫరా చేయడం లేదని అంటున్నారు. ప్రస్తుతం పత్తి, కంది, చెరుకు, పసుపు పంటలతో ఇతర పంటలు ఎదిగే సమయం, ఇదే సమయంలో ఎరువులు వేయకపోతే పంట దిగుబడి వచ్చె నమ్మకం లేదు. ఈ సమయంలో ఎరువులు ఇవ్వక పోవడం ఎంత వరకు న్యాయ ముందని రైతులు అంటున్నారు. సుమారు మూడేళ్ల నుండి రైతులు ఎరువులతో నానా ఇబ్బందులు పడుతున్న పాలకులు, అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని, రైతుల గోస ఎవరికి పట్టడం లేదని రైతులు మండి పడుతున్నారు.గత ప్రభుత్వంలో ఎరువులతో పాటు విత్తనాలు కూడ ప్రభుత్వం సబ్సిడీపై అందచేసిందని, ఈ ప్రభుత్వంలో కనీసం ఎరువులు అందచేయక పోవడం సిగ్గు చేటని అంటున్నారు.కనీసం మార్కెట్లో విక్రయాలు చేయాలన్న అక్కడ కూడ అందుబాటుల్లో లేదని నాగులపల్లి, ఇందూరు, గోపాల్‌పూర్, తట్టెపల్లితో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు.

తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంకు ఇప్పటి వరకు సుమారు 370 టన్నుల యూరియ వచ్చిందని, ఇంక సుమారు 300లకు పైగా టన్నుల వరకు యూరియ అవసరం ఉందని తట్టెపల్లి సీఈఓ రాజమౌళి తెలియచేశాడు. సోమవారం వచ్చిన యూరియను ప్రతి రైతుకు రెండు బస్తాలు మించకుండా అందరికి అందచేయడం జరిగిందని రాజమౌళి చెప్పారు. ఇప్పటికైన తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ద్వార సుమారు 370 టన్నుల యూరియ ఇప్పటి వరకు అందచేయడం గోప్పదన్నారు.

# ఘట్‌కేసర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఆగస్టు, 04):** పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఆరోగ్య శాఖను ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తుందని మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ మను చౌదరి అన్నారు. ఘట్ కేసర్ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిని సోమవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు..ఈ మేరకు రోగులతో మాట్లాడుతూ ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి ఆరాతీశారు. ఎన్ని కేసులు ఎన్నివస్తున్నాయి, పరీక్షలకు రానివారిని ఎలా గుర్తిస్తున్నారు. ప్రతి నెల ఎన్నిని సెక్షన్ అవుతున్నాయి, సి సెక్షన్కు వెళ్లకుండా పేషెంట్లకు తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా సలహాలు సూచలను ఇవ్వాలని, ఇన్ పేషెంట్లు, ఓపి పేషెంట్ వివరాలను సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఎస్సెన్షియల్ మెడిసిన్ ఇన్డెంట్ను పరిశీలించి, మందులు ఎలా తెప్పిస్తున్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా, మందులు ఇచ్చే ముందు గడువు తేదీని పరిశీలించాలని, ఆన్లైన్ కాకుండా మ్యానువల్గా రికార్డులు నిర్వహించాలని సూచించారు. ల్యాబరేటరీని పరిశీలించి రోజుకు ఎంత మందికి పరీక్షలు చేస్తున్నారు. అందుబాటులో లేని పరీక్షలను ఎక్కడ చేయిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫోటోగ్రఫీ మిషన్లను పరిశీలించి 5 మిషన్లు సరిపడుతున్నాయా, డిజిల్ ఎక్రే ఉందా అంటు వైద్యులను ఆరాతీశారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించి వైద్య పరికరాల మరమ్మత్తులకు అవసరమైన ఎస్టిమేషన్ వేసి తనకు పంపించాలని మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాదులను దృష్టిలో



పెట్టుకోని వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉందని, జిల్లాలోని ఆన్ని ఆరోగ్య కేంద్రాలను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. సమయపాలన పాటిస్తూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజలలో నమ్మకాన్ని కలిగించాలని సూచించారు. తహశీల్దార్ రజని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# బీర సాగుతో ఎంతో లాభం...

● 40 రోజులకే చేతికి పంట ...
● ఎకరాకు రూ.60వేల నుండి 80వేల వరకు లాభం ● లాభాల్లో ఉందంటున్న రైతు కరుణాకర్



పెద్దేముల్ మండల తట్టెపల్లిలో సాగు చేసిన బీర పంటను చూయిస్తున్న రైతు కరుణాకర్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 04)**: బీర పంట సాగు ఎంతో లాభ దాయకంగా ఉందని తట్టెపల్లి, హన్మాపూర్, గిర్మాపూర్, గాజీపూర్, తింసాన్‌పల్లితో పాటు పలు గ్రామాల రైతులు అంటున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తున్నాయని చెబుతున్నారు. పెద్దేముల్ మండల తట్టెపల్లి గ్రామానికి చెందిన రైతు కరుణాకర్ ఏడు సంవత్సరాల నుండి సుమారు నాలుగున్నర ఎకరాల పోలంలో బీర, టమాట,ఉల్లి, వాటర్ మిలాన్‌తో పలు రకాల కురగాయలతో పాటు పండ్ల పంటలు సాగుచేస్తున్నాడు. దీంతో పెట్టుబడులు పోను ఎకరాకు సుమారు రూ.50వేలకు పైగ లాబాలు వస్తున్నాయని చెబుతున్నాడు. ఈ ఏడాది మూడు ఎకరాలల్లో నాని ఎఫ్-1 రకం బీరకాయ పంటను సాగు చేశాడు. ఎకరాకు సుమారు రూ.25వేల వరకు పంట చేతికి వచ్చె వరకు పెట్టుబడులు అవుతాయన్నారు.

40 రోజుల్లో పంట చేతికి వస్తుందన్నాడు. కాగ ఎకరా పోలంలో సుమారు ఖర్చులు పోను 60 వేల నుండి రూ.80వేల వరకు లాబాలు వస్తున్నాయని రైతు కరుణాకర్ తెలియ చేశారు. ఇప్పటి వరకు రూ.లక్ష వరకు బీర కాయలు తాండూరు మార్కెట్‌తో పాటు ఇతర మార్కెట్లలో విక్రయాలు చేయడం జరిగిందన్నారు.



కాగ కూరగాయల మార్కెట్ అందుబాటుల్లో లేక విక్రయాలు చేయడం కష్టంగా ఉందని అంటున్నాడు. కనీసం హైద్రాబాద్‌కు తీసుకవెళ్లాలన్నా సుమారు 100కిలో మీటర్ల దూరం అవుతుందని వాపోయాడు. కొన్ని సమయాలల్లో జహిరాబాద్ మార్కెట్‌కు తరలిస్తున్నమన్నారు.

కూర గాయ పంటలల్లో బీరతో పాటు టమాట, కాకర,బేండ ఇతర పంటలు ఏది సాగుచేసిన సుమారు 40 రోజులకు పంట చేతికి వస్తుందని రైతులు అంటున్నారు. కాగ కొంత మంది రైతులు గ్రామాలల్లో జరుగు వారాంతపు సంతల్లో విక్రయాలు చేయవలసి వస్తుందని చెబుతున్నారు. ఏది ఏ మైన తాండూరుల్లో కూడ గాయల మార్కెట్ పెద్ద ఎత్తున ఉంటే ఎంతో లాభం ఉందుందని అంటున్నారు.

# బస్టాండ్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా..!

● మేడ్చల్ ఆర్టీసీ డిపో పరిసరాల్లో అనుచిత తతంగాలు ● భయభ్రాంతికి గురవుతున్న మహిళలు ● కఠిన చర్యలు తీసుకోవాలంటూ ప్రయాణికుల డిమాండ్

**మేడ్చల్,మేజర్ న్యూస్ (ఆగస్ట్ 4):**
మేడ్చల్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ వేలాదిమంది ప్రయాణికులు సందర్శించే ఈ బస్టాండ్ చుట్టుపక్కల కొంతమంది మహిళలు మగవారితో అనుచిత సంబంధాలకు పాల్పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు.వీరు బేరసారాలు జరిపి వారిని సమీపంలోని లాడ్జీలకు తీసుకెళ్తున్న దృశ్యాలు పలువురిని ఆశ్చర్యానికి గురి చేశాయి. ఈ తతంగాన్ని గమనించిన సాధారణ ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. బస్టాండ్ వద్ద జరుగుతున్న ఈ కార్యకలాపాల వల్ల కళాశాల విద్యార్థినులు, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే మహిళలు భయంతో వెనక్కి తగ్గుతున్నారు.

**భద్రతా లోపాలు కారణం**
బస్టాండ్ పరిసరాల్లో భద్రత లేకపోవడం, వెలుతురు సరిగా లేకపోవడం, ప్రహరీలేని నిర్మాణం వల్ల అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం లభిస్తోందని ప్రజలు చెబుతున్నారు. సీసీ కెమెరాలు సమర్థవంతంగా పనిచేయకపోవడమూ మరో ప్రధాన కారణంగా గుర్తిస్తున్నారు.



అసాంఘిక కార్యక్రమాలకు బేర సారాలు ఆడుచున్న మహిళలు..

**ప్రయాణికుల విజ్ఞప్తి**
“బస్టాండ్‌లో ఎవ్వరూ బాధ్యతగా పర్యవేక్షించడంలేదు. ఇది సామాన్య ప్రజలకు మిగిలే శాపంగా మారుతోంది. వెంటనే పోలీసులు రంగంలోకి దిగాలి,” అని ఓ ప్రయాణికుడు పేర్కొన్నారు.
ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి బస్టాండ్ పరిసరాల్లో భద్రత పెంచాలని, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# అతివేగంతో లారీ బైక్‌ను ఢీకొట్టి ప్రమాదం

● తీవ్ర గాయాలపాలైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి ● ఈసీఐఎల్ వైపు నుంచి వచ్చిన లారీ
● కీసర ప్రధాన రహదారిలో ఘటన



**కీసర, మేజర్ న్యూస్(ఆగస్ట్ 4):** కీసరలోని వెంకట సాయి సినిమా థియేటర్ సమీపంలో సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఉదయం సుమారు 6:45 గంటల సమయంలో, ఫ్యాషన్ ప్లస్ బైక్‌పై వెళ్తున్న అల్లాదుర్గం వెంకటేష్ (వయసు 56) అనే వ్యక్తిని ఈసీఐఎల్ వైపు నుండి వస్తున్న TS 08 UA 7269 నంబర్ లారీ బలంగా ఢీకొట్టింది.లారీ అతివేగంతో ఉండటంతో ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టిన ఘటనలో వెంకటేష్ తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు, లారీ యజమాని సహకారంతో గాయపడిన వ్యక్తిని జీనియస్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించారు. అయితే పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమ వారం రోజు సాయంత్రం వెంకటేష్ మృతిచెందారు.

సమాచారం అందుకున్న కీసర పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, లారీతో పాటు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతను నిర్లక్ష్యంగా వాహనం నడిపినట్లు గుర్తించి క్రిమినల్ కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

ప్రజాభిప్రాయం - వేగ నియంత్రణకు డిమాండ్:
ఈ మార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్న బాధతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కీసర గుట్ట కమాన్ వరకు ప్రాంతాన్ని ‘విలేజ్ జోన్’గా ప్రకటించి, స్పీడ్ లిమిట్ బోర్డులు ఏర్పాటు చేయాలని, వాహనాల వేగాన్ని నియంత్రించాలని వారు సంబంధిత ఉన్నతాధికారులను కోరుతున్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నూతన కార్యవర్గం కృషి చేయాలి..

● డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి
● మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్



నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 04):**
స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నూతన గ్రామ కమిటీలు కృషి చేయాలని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని ఇప్పాయిపల్లి కాంగ్రెస్ గ్రామ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటింటికి తీసుకు వెళ్తూ పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. గ్రామ అధ్యక్షునిగా వడ్డే వెంకటయ్య, ఉపాధ్యక్షుడిగా బర్ల నర్సింలు, యూత్ అధ్యక్షునిగా ఎర్రం రాజు, యూత్ ఉపాధ్యక్షుడిగా యాదయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సతీష్ నాయక్, స్థానిక నాయకులు బాల్ రెడ్డి, ఆంజనేయులు, నరసింహులు, మల్లయ్య, శంకర్, మల్లయ్య, మధు గౌడ్, బోరింగ్ నర్సింహులు, వెంకటయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

## ముజాహిద్ పూర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి హెప్సిభా

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 04)**
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదిగి మంచి పేరు తెచ్చుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి హెప్సిభా అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్‌లోని ఆదర్శ పాఠశాల పదవ తరగతి చదువుతున్న నరేష్ సీనియర్ టెన్నిస్ బాల్ క్రికెట్ క్రీడలో జాతీయ స్థాయికి ఎంపికై చెన్నైలో 2వ,3వ తేదీన క్రీడల్లో పాల్గొనడం జరిగింది. తిరిగి పాఠశాలకు రావడంతో ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి..

## ఎస్సై భరత్ కుమార్ రెడ్డి




**పూడూర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 4):**
చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై భరత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని చన్గోమల్ (మన్నెగూడ) పోలీస్ స్టేషన్‌లో పలు గ్రామాల వారికి చట్టాల పైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్యవివాహాలు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మహిళలపై అఘైత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చట్టాలు అమల్లో ఉన్నాయని తెలిపారు.ఫోక్సో లాంటి చట్టాలు అమలులో ఉన్నాయని హెచ్చరించారు. గోల్డ్ లేచిందని, లక్ష రూపాయలు లక్కీ డ్రాలో గెలుపొందారని ఎవరైనా ఫోన్ చేసి బ్యాంకు ఖాతా ఏటీఎం నెంబర్ ఓటిపి వంటి వివరాలు అడిగితే ఇవ్వరాదన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు వాహనాలు,సెల్ ఫోన్లు ఇవ్వరాదని తల్లిదండ్రులను హెచ్చరించారు.ప్రతి ఒక్కరు వాహనాలకు సక్రమంగా నంబర్ ప్లేట్లు ఉండే విధంగా చూసుకోవాలన్నారు.మద్యం సేవించి, త్రిబుల్ రైడింగ్, హెల్మెట్ లేని ప్రయాణాలు చేసి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు శిశు ఆరోగ్యానికి అమూల్యమైన ఔషధం - ప్రొ. శివ రామకృష్ణ

### బ్రెస్ట్ ఫీడింగ్ అవసరంపై మెడిసిటీ ఆసుపత్రిలో అవగాహన

**మేడ్చల్,మేజర్ న్యూస్( ఆగస్టు,4):** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఘనపూర్ గ్రామంలో ఉన్న మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మరియు అనుబంధ మెడిసిటీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ బ్రెస్ట్ ఫీడింగ్ అవగాహనా వారం సందర్భంగా సోమవారం ఓ ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రతి ఏడాది ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ వ్యాప్తంగా బ్రెస్ట్ ఫీడింగ్ వారం జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో మెడిసిటీ హాస్పిటల్ వేదికగా గైనకాలజీ విభాగ పర్యవేక్షణలో, ఇటీవల సంతానాన్ని ప్రసవించిన తల్లులకూ, వైద్య విద్యార్థులకూ బ్రెస్ట్ ఫీడింగ్ మీద అవగాహన కల్పించే కార్యక్రమం ఏర్పాటు చేశారు.కార్యక్రమాన్ని మెడిసిటీ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ శివరామకృష్ణ, డైరెక్టర్ డా. సి. గీత, గైనకాలజీ హెచ్ఓడీ డా. కల్పన కలిసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం విద్యార్థుల చేతుల మీదుగా ఏర్పాటైన ముగ్గుల ప్రదర్శన, బ్రెస్ట్ ఫీడింగ్ పై ప్రత్యేక పోస్టర్ల ప్రదర్శన ఆకర్షణీయంగా సాగింది.ఈ సందర్భంగా డా. కల్పన మాట్లాడుతూ, “తల్లి పాలు శిశువులకు శారీరక, మానసిక అభివృద్ధికి పునాది. తల్లిపాలలో ఉండే ఇమ్యూనిటీ బూస్టర్లు చిన్నారులను అనేక వ్యాధుల నుండి రక్షిస్తాయి. శులభంగా జీర్ణమయ్యే తల్లిపాలు శిశువుకు పలు పోషకాలు అందిస్తాయి” అని పేర్కొన్నారు. ఆధునిక జీవన శైలిలో తల్లులు అపోహల కారణంగా తల్లిపాలివ్వడాన్ని నిర్లక్ష్యం చేస్తుండటంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.



తల్లిపాల అవగాహన కార్యక్రమం ను ప్రారంభిస్తున్న దృశ్యం..

అనంతరం ప్రొఫెసర్ శివరామకృష్ణ మాట్లాడుతూ, “తల్లి పాలు ఇవ్వడం ప్రకృతి ప్రసాదించిన సహజమైన ప్రక్రియ. కానీ నేటి కాలంలో ఈ ప్రక్రియలో జోక్యం జరగడం వల్ల తల్లీబిడ్డల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోంది. ఈ పరిస్థితుల్లో వైద్యులు ముందుకు వచ్చి సమాజానికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉంది” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ విద్యార్థులు, గైనకాలజీ విభాగానికి చెందిన వైద్యులు, ఇంటర్న్షిప్‌లో ఉన్న ఫీజి విద్యార్థులు పాల్గొన్నారు. బ్రెస్ట్ ఫీడింగ్ పై సమాజంలో వాస్తవాలను వెలుగులోకి తెచ్చేలా ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని హాజరైన వారు అభిప్రాయపడుతున్నారు.

# మేడ్చల్‌లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**● నేడు.. అత్వెల్లిలో నిర్వహణ ● అతిథిగా మంత్రి శ్రీధర్ బాబు**



మేడ్చల్,మేజర్ న్యూస్(ఆగస్టు,04): మేడ్చల్ నియోజకవర్గంలోని అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయనున్న కార్యక్రమం మంగళవారం ఉదయం 10 గంటలకు అత్వెల్లి గ్రామంలోని జీఎన్నార్ కన్వెన్షన్ హాల్‌లో జరగనుంది. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రివర్యులు డి.శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సామాజిక న్యాయాన్ని లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ చర్యలలో భాగంగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు అందించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయిలోని ప్రజలు పెద్ద ఎత్తున హాజరవుతారని తెలిపారు.

# గుండాల్‌లో ఘనంగా తల్లి పాల వారోత్సవం



**దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 04):**
తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని తల్లి పాల వారోత్సవల కార్యక్రమం వల్ల బాలింతలకు అవగాహనా అవుతుందని సిడిపిఓ మెహ్రూనిసా అన్నారు. ఆగస్టు ఒకటవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు నిర్వహిస్తున్న తల్లి పాల వారోత్సవల్లో భాగంగా దోమ మండల పరిధిలోని గుముడల్ గ్రామం అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్స్నవం నిర్వహించారు. ఈ కార్యక్రమం సి డి పి ఓ మెహ్రూనిసా మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు తాగించాలని, అప్పుడే బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పిల్లలకు ఏ విధంగా, ఎంత కాలం వరకు తల్లి పాలు ఇవ్వాలి దాని వల్ల పిల్లలకు కలిగే ప్రయోజనాలపై గురించి అవగాహన కల్పించారు. తదనంతరం గర్భిణీ, బాలేంతలు, పిల్లలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఇందిరా ,అంగన్వాడీ టీచర్ రాజేశ్వరి, పద్మమ్మ, ఆశాలు, బాలెంతలు,తదితరులు పాల్గొన్నారు.

# డివిడెండ్ల బకాయిలు చెల్లించండి

## : మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి

### స్నేహ మహిళా సొసైటీపై కలెక్టర్, డీఆర్డిఏ లకి వినతి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్( ఆగస్టు 4):**
స్నేహ మహిళా సొసైటీ ద్వారా రావలసిన డివిడెండ్లను నాగారం, రాంపల్లి ప్రాంతాల మహిళా సంఘాలకు ఇప్పటికీ చెల్లించకపోవడాన్ని తప్పుపడుతూ, తక్షణమే వాటిని విడుదల చేయాలని కోరుతూ నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి జిల్లా కలెక్టర్, డీఆర్‌డీఏ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో లిఖితపూర్వక వినతిపత్రాన్ని సమర్పించారు.

కీసరలోని స్నేహ మహిళా సొసైటీకి 2018 వరకు సభ్యులుగా కొనసాగిన మహి ళా సంఘాలకు లాభాల్లో భాగంగా రూ.10,000 చొప్పున డివిడెండ్లు ఇవ్వాలని అప్పట్లో సొసైటీ తీర్మానించినప్పటికీ, నాగారం, రాంపల్లి ప్రాంతాల సంఘాలకు ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా సంఘాల ఖాతాలు వేరే బ్యాంకులకు మారినా, అప్పటి వరకు ఉన్న లాభాల్లో వాటా చెల్లించాల్సిన బాధ్యత సొసైటీదేనన్నారు.ఈ కార్యక్ర మం లో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బీజీ శ్రీనివాస్



గౌడ్, బీజేపీ నాయకులు రామక్కపేట రవీందర్ రెడ్డి, జూపల్లి నరేష్, మున్సిపల్ మహిళా మోర్చా అధ్యక్షు రాలు జ్యోతి పాండే, జోరుక కృష్ణవేణి, విజయలక్ష్మి పాల్గొన్నారు. మహిళా సం ఘాలకు రావలసిన న్యాయం ఆలస్యం కాకుండా జరగాలని వారు డిమాండ్ చేశారు.

# దిర్సంపల్లిలో ఘనంగా తల్లి పాల వారోత్సవం



**దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 04):**
తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరమని తల్లి పాల వారోత్సవల కార్యక్రమం వల్ల బాలింతలకు అవగాహనా అవుతుందని అంగన్వాడి టీచర్ లు అన్నారు. ఆగస్టు ఒకటవ తేదీ నుండి ఏడవ తేదీ వరకు నిర్వహిస్తున్న తల్లి పాల వారోత్సవల్లో భాగంగా దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామ పంచాయితీలో అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్స్నవం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో టీచర్ లు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు తాగించాలని, అప్పుడే బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పిల్లలకు ఏ విధంగా, ఎంత కాలం వరకు తల్లి పాలు ఇవ్వాలి దాని వల్ల పిల్లలకు కలిగే ప్రయోజనాలపై గురించి అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీ, బాలేంతలు, పిల్లలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో , అంగన్వాడీ టీచర్ ఆఫ్సాన, జయమ్మ, ఆశ వర్కర్ లు ఫర్జానా, అతీయ, గర్భిణీలు, బాలెంతలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోచమ్మ తల్లివారి విగ్రహ ప్రతిష్ట వేడుక ఘనంగా...

# ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట నేత ఏనుగు సుదర్శన్ రెడ్డి



శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ అమ్మవారు...



విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్.. ప్రముఖులు

**కీసర,మేజర్ న్యూస్(ఆగస్టు,4):**దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధార్థ నగర్ కాలనీలో సోమవారం శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ నేత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... “దమ్మాయిగూడ మున్సిపాలిటీ ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. విగ్రహాన్ని విరాళంగా ఇవ్వడం నా జీవితంలో ఒక పుణ్యం. ఈ భాగ్యాన్ని ప్రసాదించిన తల్లికి నమస్కరిస్తున్నాను” అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు గాలి సంపత్ యాదవ్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి తడక కృష్ణ, ఉపాధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, బిలకంటి ధర్మేందర్, కార్యవర్గ సభ్యులు, భూత్ అధ్యక్షుడు చక్రపాణి తదితరులు పాల్గొన్నారు. కాలనీవాసులు భారీ సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.